# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 76 గుంటూరు, బుధవారం 26 - 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## క్రైం కౌంటర్ దినపత్రిక నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డి.ఎస్.పి.ఎం హనుమంత రావు

# సమాజంలో "జర్నలిస్టుల పాత్ర" కీలకం

## అంటూ సూచనలు చేసిన డి.ఎస్.పి...!




**ఏపీ,పల్నాడు జిల్లా(క్రైం కౌంటర్ డెస్క్):** ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి గత పదేళ్లుగా సమాజన్ని చైతన్య%శీ% చేస్తూ ప్రజాదరణ పొందనా క్రైం కౌంటర్ దినపత్రిక, నూతన రాష్ట్ర కార్యాలయన్ని నత్తెనపల్లి మరియు నర్సరారావుపేట ఇంచార్జి డి ఎస్ పి ఎం. హనుమంతరావు ముఖ్య అతిథి గా పాల్గొని మంగళవారం నాడు ప్రాంభించారు. పత్రిక సీఈఓ ఎడిటర్ 'కే వరప్రసాద్' పుష్పగుచం అందచేసి వేదంపండితుల ఆశీర్వచనలతో డి ఎస్ పి హనుమంతరావు కు స్వాగతం పాలకగా నూతన కార్యాలయన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు డి ఎస్ పి హనుమంతరావు. అనంతరం ప్రారంభోత్సవ కారిక్రమంలో సభనుద్దేశించి మాట్లాడిన డి ఎస్ పి నేటి సమాజం లో జర్నలిస్టుల పాత్ర కీలకం అని వారు సేకరించిన వార్తలను విశ్లేశించినప్పుడే ఖచ్చితంమైన సమాచారం మరియు వివరణ లభ్యం అవుతుందని తద్వారా పాత్రికేయులు మరియు పత్రికకు మంచి గుర్తింపు వస్తుందని సూచించారు.సమాజంలో కీలక పాత్ర పోషించే మీడియా వ్యవస్థ కార్యాలయాన్ని ప్రారంభించటం తనకేంతో సంతోషంగా ఉందని క్రైం కౌంటర్ దినపత్రిక రానున్న రోజుల్లో ప్రజలకి మరింత దెగ్గర అవ్వాలని ఆకాంక్షిస్తూ పత్రిక సీఈఓ ఎడిటర్ కే వరప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతన కార్యాలయం ప్రారంభోత్సవ%శీ% సందర్భంగా డి ఎస్ పి ఎం. హనుమంతరావు చేతులమీదుగా ఎడిటర్ కే వరప్రసాద్ '2026 నూతన సంవత్సరం డైరీ' ని ఆవిష్కరించారు. అనంతరం ఎడిటర్ కే.వరప్రసాద్ మాట్లాడుతూ తన ఆహ్వానన్ని మన్నించి విచ్చేసిన డి ఎస్ పి హనుమంతరావు కు ధన్యవాదలు తెలిపారు. 2015 సంవత్సరం లో ప్రారంభ%శీ%మైనా నాటి నుండి సమస్థ విలేఖరులు కృషి మరియు పట్టుదల తో పని




చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తుసుకువెళ్లి ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం అన్నా నినాదాన్ని సుస్థిర పరిచరని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కృషి చేస్తానని సీఈఓ, ఎడిటర్ కే.వరప్రసాద్ తెలిపారు.అలాగే సభ అధ్యక్షులు క్రైం కౌంటర్ దినపత్రిక రాష్ట్ర బ్యూరో చీఫ్ సల్మాన్, పల్నాడు జిల్లా బ్యూరో రవి కుమార్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గున్న డి ఎస్ పి హనుమంతరావు కు మెమోంటం ను బహుకరించారు.ఈ కారిక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన పొలేష్,మరియు సమస్థ సిబ్బంది కి వరప్రసాద్ అభినందనలు తెలిపారు.ఈ కారిక్రమంలో మీడియా మిత్రులకు-అధికారులు మరియు శ్రేయభిలాషులు పెద్ద ఎత్తున్న పాల్గొని కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేశారు.

## వైఎస్ జగన్‌పై వివాదాస్పద పోస్టుపై స్పందించిన లోకేశ్



రాజకీయాల్లో హుందాతనం పాటించాలని, వ్యక్తిగత దాడులకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు. వైసీపీ అధినేత జగన్‌ను కించపరిచేలా ఉన్న ఓ సోషల్ మీడియా పోస్టుపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎక్స్ వేదికగా ఓ టీడీపీ అభిమాని పోస్ట్ చేసిన వీడియోలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నడుచుకుంటూ వెళుతుండగా జగన్ రోడ్డు పక్కన కూర్చుని ఓ ప్లకార్డు ప్రదర్శిస్తుండడడం చూడొచ్చు. ఆ ప్లకార్డుపై నాకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వండి అని రాసి ఉంది. ఈ పోస్టు వైరల్ కావడంతో లోకేశ్ స్పందించారు.నా ప్రియమైన టీడీపీ కుటుంబానికి ఇలాంటి కంటెంట్ వెనుక ఉన్న భావోద్వేగాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ, వ్యక్తిగత దాడులు ఎప్పటికీ మంచివి కావు. మేం రాజకీయ ప్రత్యర్థులం కావచ్చు, కానీ మన చర్యలు గౌరవప్రదంగా ఉండాలి అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.మన మద్దతుదారులతో సహా ప్రతి ఒక్కరూ ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించవద్దని నేను అభ్యర్థిస్తున్నాను. విభేదాలు ఉన్నప్పటికీ హుందాతనాన్ని పాటిద్దాం. ఆంధ్రప్రదేశ్‌ను బలోపేతం చేసే నిర్మాణాత్మక రాజకీయాలపై దృష్టి సారిద్దాం అని ఆయన కోరారు. రాజకీయ ప్రత్యర్థులపై అనవసరమైన ట్రోలింగ్‌కు స్వస్తి పలకాలని ఆయన పరోక్షంగా సూచించారు.

## ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం ఆమోదం



2 లో

## ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు.. సీఎం అంగీకారం




ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తన ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమర్పించిన సిఫార్సులపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరగనుంది. మార్కాపురం, మదనపల్లెతో పాటు గిరిజన

2 లో

## ఉద్యోగులకు ప్రమోషన్లు..

ఏపీలోని గ్రామ సచివాలయ ఉద్యోగులకు త్వరలోనే తీపికబురు అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామ సచివాలయాల నిర్మాణం, ఉద్యోగుల పదోన్నతులపై అధ్యయనం జరిపి.. మార్చి నాటికి నివేదిక రూపొందించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పదోన్నతులపై మంత్రుల బృందం, వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని క్యాంపు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రామ సచివాలయాల పనితీరు, సచివాలయ వ్యవస్థ నిర్మాణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం



జరపాలని సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో వివిధ శాఖల

2 లో

# ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు.. సీఎం అంగీకారం

ప్రాంతమైన రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిపాదనలను త్వరలో కేబినెట్ సమావేశంలో చర్చించి, ఆమోదం పొందాక అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.పోలవరం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో ఈ జిల్లా ఏర్పాటవుతోంది. రంపచోడవరం డివిజన్‌లోని రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఇందులో ఉంటాయి. చింతూరు డివిజన్‌లోని యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. సుమారు 3.49 లక్షల జనాభాతో రంపచోడవరం కేంద్రంగా ఈ గిరిజన జిల్లా రూపుదిద్దుకోనుంది.మార్కాపురం జిల్లా ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లలోని 22 మండలాలను ఇందులో చేర్చారు. మార్కాపురం డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు ఉంటాయి. కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు ఈ జిల్లాలో భాగం కానున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లాను ఏర్పాటు చేస్తున్నారు.మదనపల్లె జిల్లా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు కానుంది. కొత్తగా ఏర్పాటు చేయనున్న పీలేరు, పాత మదనపల్లె రెవెన్యూ డివిజన్లలోని 19 మండలాలను ఈ జిల్లాలో చేర్చారు. మదనపల్లె డివిజన్‌లో మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీఎం, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు ఉ ంటాయి. పీలేరు డివిజన్‌లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉంటాయి. ఈ జిల్లా జనాభా సుమారు 11.05 లక్షలుగా ఉండనుంది.కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు మూడు కొత్త జిల్లాలతో పాటు, రాష్ట్రంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పడనున్న మదనపల్లె జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్లు రానున్నాయి. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనంను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరును "వాసవీ పెనుగొండ మండలం"గా మార్చనున్నారు.ఇతర ముఖ్యమైన మార్పులు మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు అనేక మండలాలను, నియోజకవర్గాలను వేర్వేరు డివిజన్లు, జిల్లాల్లోకి మార్చారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లా గూడూరు డివిజన్‌లో చేర్చనున్నారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ నుంచి పెద్దాపురం డివిజన్‌లోకి మార్చనున్నారు. ఈ పునర్విభజన ప్రక్రియలో భాగంగా 17 జిల్లాల భౌగోళిక స్వరూపంలో మార్పులు చోటుచేసుకోగా, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు.

## ఉద్యోగులకు ప్రమోషన్లు.. మార్చి నాటికి నివేదిక

నిర్మాణం ఎలా ఉందనే అంశాలతో పాటుగా గ్రామ సచివాలయం ఉద్యోగులను ఆయా శాఖలతో ఎలా అనుసంధానించాలనే అంశం గురించి ఆలోచించాలని సూచించారు.

పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో.. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఇతర ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశం సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రమోషన్లు, ఇతర శాఖల్లో వారిని అనుసంధానించేందుకు ఉన్న అవకాశాలపై మంత్రుల బృందం, ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించిన తర్వాత.. సచివాలయ వ్యవస్థ నిర్మాణం దెబ్బతినకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చర్చించారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి.. ఈ మొత్తం ప్రక్రియను పూర్తిగా అధ్యయనం చేసి మార్చి నాటికి నివేదిక సమర్పించాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్ల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అవసరమైతే.. ప్రతి నెలా ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహిద్దామని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ, హోం శాఖ , వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి: డా: నిఖిత

## డిసెంబర్ 21, 22, 23 తేదీల్లో పల్స్ పోలియోని విజయవంతం చేయండి



**గోకవరం నవంబరు 26 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** గోకవరం మండలం జి. కొత్తపల్లి నందు వైద్యాధికారి డా. నిఖిత ఆధ్వర్యంలో కన్వీర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమం లో ఐ. సి. డి. ఎస్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. నిఖిత మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, ఏ యెన్. ఎమ్ లు ఆశాలు సమన్వయం తో ముందుకు వెళ్లాలని ప్రతీ నెలా వి. హెచ్. యెన్. డి కార్యక్రమం లో లోకల్ లీడర్స్ సుభాగస్వామ్యం చేయాలని తెలిపారు. మరియు ఫీల్డ్ లెవెల్ లో గర్భవతులను నమోదు చేసినపుడు అందరు రిజిస్టర్లు నమోదు చేసి ఫాలో అప్ చేయాలని ఈ సందర్బంలో వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయం చేసుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చునపుడు అందరూ లబ్ది దారులకు తెలియజేయాలని పిల్లలు ఎవ్వరూ వదిలివేయకుండా సమన్వయంతో పనిచేసుకోవాలని మరియు డిసెంబర్ నెలలో 21, 22, 23 తేదీలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేయాలని, తీవ్ర పోషకాహార లోపం తో వున్న పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ లో అనుబంధ ఆహారం ఇవ్వాలని వైద్యాధి కారులు సెంటర్స్ సందర్శించి నపుడు ఆహారలోపం గల పిల్లలకు సమస్యలేమైనా ఉంటే చూపించాలని తగిన చికిత్స జరుగునట్లు చూడాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఫోక్సో చట్టం గూర్చి అవగాహన కల్పించారు.

ఐ. సి డి.ఎస్. సూపర్ వైజర్ ఎల్. రజని మాట్లాడుతు అంగన్వాడీ సెంటర్స్ పరిశుభ్రము గా ఉంచుకోవాలని ప్రతీ స్కూల్ పిల్లలు పౌష్టిక ఆహారం తీసుకొనునట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా. నిఖిత, హెచ్. ఎస్. బి. రాజేశ్వరి, ఎమ్. పి. హెచ్. ఎ. పవన్,ఎ. యెన్. ఎమ్ లు, అంగన్వాడీ టీచర్స్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జల జీవన్ పథకంలో పెండింగ్ పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి.... గార్లపాటి దాసు.



**క్రోసూరు...** క్రోసూరు ఎస్సీ కాలనీలో జలజీవన్ పథకం లో పెండింగ్ పైపులైను పనులు పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు "ప్రజాసేవ రత్న" గార్లపాటి దాసు అన్నారు. సోమవారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జి కలెక్టర్ సూరజ్ గనోరే ఐఏఎస్ కు వినతి పత్రం అందించి తెలిపిన విషయాలు గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించాలని 2023 నవంబర్ నెలలో పైపులైన్లు వేసి ప్రతి ఇంటికి టాప్ లు బిగించే క్రమంలో సీసీ రోడ్లను మధ్యలో పగలగొట్టి కొన్ని బజారులలో పైప్ లైన్ మరియు టాపులు బిగించినారు. క్రోసూరు ఎస్సీ కాలనీలో గుడేటి పెద్ద ప్రకాశం ఇంటి వద్ద నుండి కోట ఉదయ్ కిరణ్ ఇంటి వరకు సీసీ రోడ్డు పగల కొట్టి పనులు పూర్తి చేయలేదన్నారు. 20 24 నవంబర్ 28న అప్పటి జిల్లా కలెక్టర్ శివ శంకర్ కు వినతి పత్రం ఇవ్వగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎన్ని రోజులలో




పనులు పూర్తి చేస్తారని అడగగా నెల రోజులలో పూర్తి చేస్తామని సమాధానం చెప్పినారు. అయినను పూర్తి చేయలేదు మరల 2025 మార్చి 24న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో క్రోసూరు తహసిల్దార్ వెంకట నాగరాజుకు అర్జీ ఇవ్వగా జలజీవన్ పెండింగ్ పనులు పూర్తి చేయించాలని వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని పిలిచి వీలైనంత త్వరగా పెండింగ్ పని పూర్తి చేయాలన్నారు. కానీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్పటినుండి ఇప్పటివరకు పని పూర్తి చేయలేదనీ ఒక్క క్రోసురే కాకుండా జిల్లాలో కొన్నిచోట్ల జలజీవన్ పథకంలో పైపులైను మరియు టాపులు పెండింగ్ పనులు చేయాల్సి ఉన్నాయని కలెక్టర్కు చెప్పగా కలెక్టర్ సూరజ్ గనోరే ఆర్డబ్ల్యూఎస్ వారిచే వీలైనంత త్వరగా పైపులైను మరియు ట్యాపులు పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానని అన్నారు అని గార్లపాటి దాసు తెలిపినారు .

# ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం ఆమోదం

ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆయన ఆమోదం తెలిపారు. ఈ కార్పొరేషన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక హోల్డింగ్ కంపెనీ తరహాలో పనిచేయనుంది.రాష్ట్రంలోని పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులు అనే ఐదు కీలక రంగాలను ఏపీ-లింక్ అనుసంధానిస్తుంది. తద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు, ఈ రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం దీని ప్రధాన బాధ్యత. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ-లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.ఈ కార్పొరేషన్‌కు ఒక మేనేజింగ్ డైరెక్టర్ అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, ఒక సలహా కమిటీ ఉంటాయని ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల అమలు కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక సెల్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏపీ-లింక్ ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అన్ని రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ సేవలను సమన్వయంతో అందించాలని ఆయన సూచించారు.

# కంచరగుంట గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.





**క్రైమ్ కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలం,కంచరగుంట, మంగాపురం తండా గ్రామంలో పర్యటనలో భాగంగా గ్రామంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామంలో ఇటీవలే ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ ను సందర్శించిన అనంతరం మంగాపురం తండా అలేటి వెంకటేశ్వర్లు (మాజీ సర్పంచ్),బాణావత్ బాలు నాయక్ అనారోగ్యంతో ఇటీవలే వైద్యం చేయించుకొని హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లు( పెద్దబ్బాయి), మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాలో మరో మాయ

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో అవినీతి డొంక కదులుతోంది. భారీగా నిధుల దోపిడీ బహిర్గతమవుతోంది. ఆర్పీలు బోగస్ గ్రూపులు సృష్టించి పెద్దమొత్తంలో దోచుకున్న వ్యవహారంలో ఒక్కొక్కరి పాత్ర వెలుగు చూస్తోంది. తాజాగా కార్యాలయంలోని బ్యాంకు లింకేజీ అధికారి పాత్ర బయటపడింది. బోగస్‌లను గుర్తించి ఉన్నతాధికారులకు తెలియజేయాల్సిన ఆమె అందుకు భిన్నంగా వ్యవహరించినట్లు తెలిసింది. 2022 నుంచి బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాల రికార్డులు మాయం కావడం అనేక అనుమానాలు, ఆరోపణలకు తావిస్తోంది. మెప్మాలో అవినీతి

3లో




## మాజీ మంత్రి తోట నరసింహంకు శుభాకాంక్షలు తెలిపిన గోకవరం వైసిపి నాయకులు



**గోకవరం నవంబర్ 26 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట నరసింహం వాణి దంపతులకు గోకవరం వైఎస్ఆర్సిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తోట నరసింహం వాణి దంపతుల 38వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కాకినాడలో ఆయన ఇంటికి వెళ్లి పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తోలేటి రాంప్రసాద్, కాకినాడ జిల్లా టియుసి వైస్ ప్రెసిడెంట్ నరాలశెట్టి నరసయ్య, గోకవరం మండల యువజన విభాగం అధ్యక్షుడు బొర్రా శేఖర్, గోకవరం మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు కోసిన అరుణ్ కుమార్, గోకవరం టౌన్ అధ్యక్షుడు బాడితబోయినా చిన్న, గోకవరం మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందూరీ బుజ్జి, గోకవరం మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇనకోటి దివాణం తదితరులు ఉన్నారు.

# పిత్రు దేవో భవ.



**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 25** పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామస్తులు కీర్తి శేసలు పడాల పండరి కాక్షులు వారి కుమారుడు స్వర్గీయ గంగాధర్ రెడ్డి వర్ధంతి సందర్బంగా ఈ రోజు వారి కుమార్తె బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్తులు మల్లిడి సత్యనారాయణ రెడ్డి అలియాస్ చంటి భార్య సరు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్దులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ గంగాధర రెడ్డి ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.

ఈ సందర్బంగా కుమార్తె సరు తన బాల్యం లో తండ్రి తో ఉన్న అనుబంధం గుర్తు చేసుకొని తండ్రి ఆత్మ శాంతి కి నివాళులు అర్పించారు.

పెద్దలను గుర్తుపెట్టుకొని వారి పేరున సేవాకార్యక్రమంలు నిర్వహించడం గొప్ప విషయం అని ఈ సందర్బంగా కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి చెబుతూ స్వర్గీయ గంగాధర రెడ్డి ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కుమార్తె శ్రీ మతి సరు చలితో ఇబ్బందిపడుతున్న వృద్ధులుకు దుప్పట్లు పంపిణి చేశారు.

# మెప్మాలో మరో మాయ

బాగోతం తవ్వేకొద్దీ బయటపడుతోంది. అక్రమార్కులు అనేక అడ్డదారులు తొక్కినట్లు వెల్లడవుతోంది. ఏకంగా రికార్డులనే మాయం చేసే స్థాయికి వ్యవహారం వెళ్లినట్లు సమాచారం. కొద్దిరోజు లుగా 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమవుతున్న కథనాలతో మెప్మా అధికారులు అప్రమత్తమ య్యారు. బోగస్ బాగోతం తేల్చేందుకు విచారణ కమిటీని నియమించారు. ఆ కమిటీ రెండు రోజులుగా విచారణ చేస్తోంది. బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన ఫైళ్లు, ఇతర సమాచారం అందించాలని విచారణాధికారులు కోరగా అవి మాయమైనట్లు తెలుస్తోంది. ఈ రికార్డులు కార్యాలయంలో పనిచేసే బ్యాంకు లింకేజీ అధికారి వద్ద ఉండాలి. ఒక్కటి కూడా లేకుండా అన్నీ కన్పించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2022 నుంచి బోగస్ గ్రూపుల కథ మొదలైనట్లు సమాచారం.అప్పటి నుంచి నెలవారీ జాబితా, రిపోర్టులు ప్రస్తుతం కనిపించడం లేదని బ్యాంకు లింకేజీ అధికారి చెప్పడం చర్చనీయాంశమైంది. ఆమెను పూర్తిస్థాయిలో విచారిస్తేనే అసలు విషయం వెలుగు చూసే అవకాశం ఉ ంది. పట్టణ పొదుపు మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. రుణాలు మంజూరు చేసి ప్రోత్సహిస్తోంది. పేద మహిళలు చిరువ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన రుణాల కోసం బ్యాంకర్ల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా కనికరించడం లేదు. రకరకాల మెలికలు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. బోగస్ గ్రూపులకు మాత్రం కళ్లు మూసుకుని రూ.కోట్లు మంజూరు చేయడంపై అనుమానాలు కలుగుతున్నాయి. రూ.20లక్షల రుణాన్ని ఒక పొదుపు గ్రూపునకు మంజూరు చేయాలంటే వారందరు బ్యాంకు మేనేజరుకు కనిపించాలి. అలాగే మంజూరైన రుణం మొత్తం పొదుపు సభ్యుల బ్యాంకు ఖాతాల్లోనే జమచేయాలి. కానీ ఇక్కడ ఇవేమీ జరగలేదు. దీంతో కోట్లలో జరిగిన అవినీతిలో బ్యాంకర్ల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. టార్గెట్లతోపాటు కొందరు కాసులకు కక్కుర్తి పడి బోగస్ గ్రూపులకు సహకరించినట్లు తెలుస్తోంది. రుణాల మంజూరు చేసిన జాబితాలు బయటపెట్టకపోవడంతో బ్యాంకర్లపైనా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# 100 రోజులు - 100 గ్రామాలు.. తెలుగు రాష్ట్రాలకు ఆదర్శం భానుప్రకాష్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా** మొట్టమొదటిసారి..రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన ఒక యువ ప్రజాప్రతినిధి ఎంచుకున్న మార్గం, చేస్తున్న సమున్నత ప్రయత్నం 100 రోజులు – 100 గ్రామాలు.. సామాన్యునికి సమయమిస్తూ, వారి సమస్యలు వింటూ, వ్యక్తిగత సమస్యలను మించిన గ్రామ విద్య, వైద్యం, శాంతి భద్రతల సమస్యలు ప్రాతిపదికగా ముందుకు సాగుతున్న యువ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారికి అభినందనలు. ఒక స్థిర చిత్తంతో తనను అపూర్వ మెజారిటీతో గెలిపించిన పూర్తి గ్రామీణ ప్రాంత నేపధ్యమున్న ఐదు మండలాల పెదకూరపాడు నియోజకవర్గ ప్రజానీయానికి దగ్గర కావాలని, వారి దీర్ఘ కాల సమస్యలను కూటమి ప్రభుత్వం హయాంలో తీర్చి దార్శనిక నాయకుడు చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో, రాజధాని ప్రాంతంలో భాగమైన ఈ ప్రాంత విద్య, వైద్యం, వ్యవసాయ సర్వతోముఖాభివృద్ధికి ఈ కార్యక్రమం పునాదిగా నిలుస్తుందని, వందలమంది ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల శాసనసభ్యులకు ఈ కార్యక్రమం ఆదర్శవంతమవుతుందని విశ్వసిస్తూ, ప్రతి గొప్ప ప్రయత్నం ఒక అడుగుతోనే మొదలవుతుందనీ.. శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ గారికి శుభాకాంక్షలు.

# పత్తి కొనుగోలు కేంద్రం ను అచ్చెయ నాయుడుతో కలిసి సందర్శించిన కొమ్మాలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణం గుంటూరు రోడ్ నందు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు , శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ,జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు తో కలిసి పాల్గొన్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

# జలాలపురంలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్** : ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు పెదకూరపాడు మండలం జలాల్ పురంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తమ సమస్యలను ఎమ్మెల్యేకు చెప్పుకునేందుకు తరలి వచ్చిన గ్రామస్థులు. ప్రజల సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. సచివాలయ సిబ్బంది అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేలా పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే గ్రామంలో ఔటరింగ్ కోసం అవసరమైన భూ సేకరణ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, జలాలపురం తెదేపా గ్రామ పార్టీ నాయకులు సరిపూడి గోపి, అధికారులు తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి, ఎంపీడీవో సాయి లీల ,మండల నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు

# ఇంద్రకీలాద్రి దుర్గమ్మ భక్తులకు గుడ్ న్యూస్

ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు అధికారులు శుభవార్త అందించారు. ఉచిత దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా గర్భగుడి దర్శనం కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రయల్ రన్ నిర్వహించగా, సుమారు 1500 మంది భక్తులు అమ్మవారిని నేరుగా దర్శించుకున్నారు. భక్తుల అభిప్రాయాలను సేకరించిన తర్వాత ఉచిత గర్భగుడి దర్శనంపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ప్రత్యేక దర్శనం టికెట్ తీసుకున్న వారికే గర్భగుడి దర్శనం అందుబాటులో ఉండటంతో, పేద భక్తులు నిరాశ చెందుతున్నారు. ఈ కొత్త నిర్ణయం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# మిల్లును సందర్శించిన మంత్రి అచ్చం నాయుడు ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం మార్కెట్ యార్డ్ పరిధి, మేడికొండూరు మండలం పేరెచర్ల గ్రామంలో విజయ వెంకటేశ్వర (రంగారావు) జిన్నింగ్ మిల్లును సందర్శించిన, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అనంతరం ప్రత్తి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి రైతుల సమస్యల అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి అచ్చం నాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ రైతులకు హామీ ఇచ్చారు.

# సోమశేఖర్ ను పరామర్శించిన కొమ్మలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలం ఉంగుటూరు గ్రామ నాయకులు మేదరమెట్ల సోమశేఖర్ కాలుకి చిన్న గాయం కాగా గుంటూరులోని వారి నివాసంలో వారిని పరామర్శించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

# క్రైమ్ కౌంటర్ దినపత్రిక ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోటేశ్వరరావు






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సత్తనపల్లి పట్టణంలో నరసరావుపేట వెళ్లే రోడ్డులో ఈరోజు క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రిక కార్యాలయాన్ని ప్రారంభించిన సత్తనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు . పాల్గొన్న క్రైమ్ కౌంటర్ పత్రిక సిబ్బంది ఎడిటర్ వరప్రసాద్, న్యాయవాది జోనల్ గడ్డ విజయకుమార్, గుంటూరు పల్నాడు జిల్లాల స్పెషల్ కరస్పాండెంట్ పెదకూరపాడు నియోజకవర్గ ఇంచార్జ్ క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు . క్రైమ్ కౌంటర్ మీడియా బృందం తదితరులు

# 5.98 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా..ఏపీ సీఎం కీలక నిర్ణయాలు



రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు, రైతులకు అండగా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తోంది. అలాగే రాయితీల ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, డ్రోన్లు వంటివి అందిస్తూ టెక్నాలజీ సాయంతో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేలా ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే క్లస్టర్ల ద్వారా వ్యవసాయ పంటలను ప్రోత్సహించే ప్రణాళికలు రచిస్తోంది. ఉద్యానవన పంటలకు అదనపు విలువను జోడించి.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఏపీ ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చేస్తోంది. క్రాప్ వైజ్ క్లస్టర్ విధానం అమలు చేస్తూ స్థానిక వాతావరణం, మార్కెట్ డిమాండ్‌కు తగినట్లుగా రాష్ట్రంలో 11 ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో ఉద్యానవన పంటలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు.

అందులో భాగంగా రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగు, ఇందుకోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, కల్పిస్తున్న మార్కెటింగ్ సౌకర్యాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా చేయూతనిచ్చే అంశాలపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాయలసీమలో ఉద్యాన పంటల ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ఎలాంటి ప్రణాళికలు అమలు చేయాలనే అంశం మీద మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం పథకమైన పూర్వోదయ పథకం కింద.. రాయలసీమలో హార్టీకల్చర్ పంటల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్లు ఏర్పాటు చేసి.. ఈ క్లస్టర్ల ద్వారా ఆ జిల్లాలో హార్టికల్చర్ సాగును ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 5.98 లక్షల మంది హార్టీకల్చర్ రైతులకు లబ్ధి కలిగించేలా ప్రణాళికలు రచించాలంటూ చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సాగు నీటి సౌకర్యాలు, డ్రిప్ ఇరిగేషన్, పంట ఉత్పత్తుల రవాణా, గోడౌన్లు, రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి.. హార్టీకల్చర్ రైతుల ఆదాయం రెట్టింపు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే రైతులకు కూడా సీఎం చంద్రబాబు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, అభిరుచులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని.. ఏ పంటకు అధిక డిమాండ్ ఉందో అలాంటి పంటలనే సాగు చేయాలని సూచించారు. అలాగే సాగులో టెక్నాలజీ వాడకంపైనా దృష్టి పెట్టాలన్నారు. ఈ దిశగా రైతులకు అవసరమైన సహకారం అందించాలని చంద్రబాబు అధికారులకు సూచించారు.

# ఏపీలో ఆ రూట్లో కొత్తగా వందేభారత్ ఎక్స్‌ప్రె



ఆంధ్రప్రదేశ్‌లోని రైలు ప్రయాణికులకు శుభవార్త. రాష్ట్రానికి త్వరలోనే మరో వందే భారత్ రైలు రానుంది. ఎన్నో రోజులుగా రైలు ప్రయాణికులు ఎదురుచూస్తున్న విజయవాడ %-% బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చే నెలలో పట్టాలెక్కనున్నట్లు సమాచారం. డిసెంబర్ 10వ తేదీన విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమవుతుందని సమాచారం. విజయవాడ బెంగళూరు మార్గంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నడిపేందుకు మే నెలలోనే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూట్ మ్యాప్, షెడ్యూల్‌ను కూడా రైల్వేశాఖ ఇటీవల ఖరారు చేసింది. నవంబర్ నెలాఖరు నుంచే ప్రారంభిస్తారని తొలుత వార్తలు రాగా.. ఇప్పుడు డిసెంబర్ పదో తేదీ నుంచి పట్టాలెక్కించనున్నట్లు సమాచారం. మరోవైపు విజయవాడ – బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు.. మంగళవారం తప్ప వారంలో మిగతా ఆరూ రోజులూ అందుబాటులో ఉండనుంది. విజయవాడ బెంగళూరు వందే భారత్ రైలు సాయంతో విజయవాడ నుంచి బెంగళూరుకు కేవలం 9 గంటల్లోపే చేరుకోవచ్చు. ఇక చిత్తూరు నుంచి అయితే కేవలం 3 గంటల 11 నిమిషాల్లోనే బెంగళూరుకు చేరుకునే అవకాశం ఉంది. అలాగే చిత్తూరు నుంచి విజయవాడ రైల్వేస్టేషన్‌కు 5 గంటల 56 నిమిషాల్లో చేరుకోవచ్చు. విజయవాడ బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో 8 బోగీలు ఉంటాయి. ఇందులో 7 ఏసీ చైర్ కార్ బోగీలు కాగా.. ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీ ఉంటుంది.

విజయవాడ బెంగళూరు వందేభారత్ రైలు తెనాలి, ఒంగోలు రైల్వే స్టేషన్, నెల్లూరు రైల్వేస్టేషన్, తిరుపతి, చిత్తూరు రైల్వేస్టేషన్, కాట్పాడి, కృష్ణరాజపురంలలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 20711 నంబరుతో విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఈ వందేభారత్ రైలు అందుబాటులో ఉంటుంది. వారంలో మంగళవారం మినహా మిగతా అన్ని రోజులూ ఉదయం 5:15 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్‌లో బయలుదేరుతుంది. బెంగళూరు రైల్వేస్టేషన్‌కు మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాలకు చేరుకుంటుంది. బెంగళూరు నుంచి తిరిగి 20712 నంబరుతో విజయవాడకు బయల్దేరుతుంది. బెంగళూరులో మధ్యాహ్నం 2: 45 గంటలకు బయల్దేరితే.. విజయవాడ రైల్వేస్టేషన్‌కు రాత్రి 11.45 గంటలకు చేరుకుంటుంది. మరోవైపు విజయవాడ బెంగళూరు వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే తిరుపతి, విజయవాడ వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే.. ఒక్కరోజులోనే తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని తిరిగి విజయవాడకు రావొచ్చని చెప్తున్నారు. విజయవాడ నుంచి కేవలం నాలుగున్నర గంటల్లోనే తిరుపతికి చేరుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.

విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఉదయం 5.15 గంటలకు ఈ రైలులో బయల్దేరితే.. ఉదయం 9 గంటల 45 నిమిషాలకు తిరుపతికి చేరుకోవచ్చు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల సాయంతో శ్రీవారిని దర్శించుకుని సాయంత్రం ఆరున్నర గంటలకల్లా తిరుపతి రైల్వేస్టేషన్ చేరుకుంటే.. బెంగళూరు– విజయవాడ వందేభారత్ రైలు సాయంత్రం 6 గంటల 55 నిమిషాలకు తిరుపతి రైల్వేస్టేషన్‌లో అందుబాటులో ఉంటుంది. అందులో బయల్దేరితే రాత్రి 11: 45 గంటలకల్లా విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు చెప్తున్నారు.

# ఏపీలో ధాన్యం రైతులకు.. గతేడాది కన్నా ఎక్కువ చెల్లింపు

ఏపీలోని వరి రైతులకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుభవార్త వినిపించారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధరను అందిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కంటే 72 రూపాయలు అదనంగా ధాన్యం రైతులకు చెల్లిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం పర్యటించారు. కొన్ని రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. రైతు సేవా కేంద్రాల వద్దకు ధాన్యం అమ్మేందుకు వచ్చిన రైతులతో మాట్లాడారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్.. రైతులు బాగుండాలని.. వారి ఆదాయం పెంచాలనే ఆలోచనతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని.. 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం ఏపీ ప్రభుత్వం రూ.14 వేల కోట్లు సిద్ధం చేసిందని వివరించారు.

మరోవైపు రైతులు సులభంగా ధాన్యం విక్రయాలు సాగించేందుకు ఏపీ ప్రభుత్వం వాట్సప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 73373 59375 వాట్సాప్ నంబరుతో రైతుల కోసం ఈ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వానికి ధాన్యం విక్రయించాలని నిర్ణయించుకున్న రైతులు 73373 59375 వాట్సప్ నంబర్‌కు హాయ్ అనే మెసేజ్ పంపించాల్సి ఉంటుంది. అలా పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ప్రత్యేక వాయిస్‌తో సేవలు అందిస్తారు. వాయిస్ సూచనల మేరకు 'రైతు తన ఆధార్ నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం తన పేరును ధ్రువీకరించాలి. ఆ తర్వాత ధాన్యం ఎప్పుడు అమ్ముతారనే విషయంపై మూడు ఆప్షన్లు వస్తాయి. రైతులు తమకు అనుకూలమైన తేదీని, సమయాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

తేదీ, సమయం ఎంచుకున్న తర్వాత ఏ రకం ధాన్యం అమ్ముతున్నామనే వివరాలను రైతులు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎన్ని బస్తాలు అమ్ముతారనే వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది. ఇవన్నీ పూర్తయిన తర్వాత రైతులకు ఓ మెసేజ్ వస్తుంది. ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లుగా రైతుల ఫోన్‌కు మెసేజ్ రూపంలో కూపన్ కోడ్ వస్తుంది. ఈ కూపన్ కోడ్ సాయంతో రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సులభంగా ధాన్యం అమ్ముకునేలా ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మరోవైపు ఈ ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా.. 4000 రైతు సేవాకేంద్రాలు.. 3000 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తరలించేందుకు అయ్యే రవాణా ఖర్చును కూడా ప్రభుత్వం రైతులకు చెల్లిస్తోంది.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com